

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు.రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి,నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 18 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6



# ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- వైద్య, విద్యా రంగాలకు పెద్దపీట
- మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు మెరుగైన సేవలు అందించాలి
- స్వస్థ నారీ సశక్తి పరివార్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించిన మంత్రివర్యులు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి :** ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ

మిగతా 2 లో...

# ఏసీబీ వలకు చిక్కిన తల్లాడ తహశీసిల్దార్, ఆర్ఐ, ఆపరేటర్..

- రైతు వద్ద నుండి 10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడిన వైనం..
- విలేకరులకు వెల్లడించిన ఏసీబీ డిఎస్పి వై. రమేష్..



2 లో...

# అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అంధులకు స్కూల్ ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంధులకు స్కూల్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జెడ్పీ సిఈఓ విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అంధులకు పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు.అంధుల పాఠశాలలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. టాయిలెట్స్ సమీపంలో

మిగతా 2 లో...

## ఏసీబీ వలకు చిక్కిన తల్లాడ తహశీసిల్దార్, ఆర్ఐ, ఆపరేటర్..




**తల్లాడ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** అవినీతి నిరోధక శాఖ పన్నిన వలకు తల్లాడ తహశీసిల్దార్ వంకాయల సురేష్ కుమార్, ఆర్ఐ మాలోతు భాస్కర్, ధరణి ఆపరేటర్ శివ రాథోడ్ ఏసీబీకి చిక్కారు. ఈ మేరకు ఏసీబీ ఖమ్మం డిఎస్పి వై. రమేష్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన ఓ రైతుకు సంబంధించిన 15 కుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని తహాసిల్దారును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో 12వేలు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని తహాసిల్దార్ చెప్పటంతో చివరకు 10వేలతో ఒప్పందం కుదిరింది. బుధవారం సాయంత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రైతు వద్ద నుండి తహసిల్దారు సురేష్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, ఆపరేటర్ రాథోడ్ నగదును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా తక్షణమే ముగ్గురిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఏసీబీ డిఎస్పి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ రైతు వద్ద నుండి లంచం తీసుకుంటుండగా తమకు సమాచారం అందించారని, ఈ మేరకు ట్రాప్ చేసి తల్లాడ అధికారులను పట్టుకున్నామని తెలిపారు. ఎవరైనా అధికారులు లంచాలు అడిగితే తమను సంప్రదించాలని సూచించారు. అటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే మా టోల్ ఫ్రీ నెంబర్ 1064కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు ఏసీబీ అధికారులు ఉన్నారు.

## అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఉండేలా చూడాలని,అంధుల భద్రత దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణం జరగాలని,పాఠశాలల్లో అంధులకు విద్యతో పాటు కంప్యూటర్ స్కిల్స్ అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పాఠశాలల్లో అంధ విద్యార్థులకు అవసరమైన లిపి పాఠ్యాంశ పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, పాఠశాలల్లో సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి అంధుల పాఠశాలకు త్రాగునీటికనెక్షన్ అందించాలని,పాఠశాలలో సంప్ నిర్మాణం చేపట్టాలని, మోటార్ ఏర్పాటు చేయాలని అన్నారు.అంధుల పాఠశాలకు విద్యుత్ సరఫరా పనులు పకడ్బందిగా ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండాలని అన్నారు.పాఠశాలల్లో వినియోగించే ఫర్నీచర్ అంధులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేయాలని, పాఠశాలలో పూర్తి నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో అంధులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మలక్ పేట లోని అంధుల పాఠశాలను, దేవనార్ పాఠశాలను అధికారులు సందర్శించి ఖమ్మం జిల్లాలో చిన్నస్థాయిలో అంధుల పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, సి.ఎం.ఓ. ప్రవీణ్, స్పెషల్ ఎడ్యుకేటర్ రాకేష్,పంచాయతీరాజ్ ఏఈ చిరంజీవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార బ్యాంక్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

- **డిసిసిబి బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర్రావు**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంసందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరావు జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యకులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో వెంకట ఆదిత్య ,బ్యాంక్ పాలకవర్గ సభ్యులు పి.రామబ్రహ్మం ,ఉన్నతాధికారులు,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

(మొదటి పేజీ తరువాయి...)

ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని,రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని,ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో,రజాకార్లకు వ్యతిరేకంగా,వీరొచితంగా జరిగిన పొరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్య నారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడితో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా లని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఎస్సీ, ఎస్టి, బీసి,మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతా రామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్ననీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025-26 సంవత్సరంలో జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందనీ తెలిపారు.అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్,టేకులపల్లికి చెందిన టీజీ ఎస్.డబ్ల్యూఆర్ ఎస్ గురుకుల బాలికల విద్యార్థినిలు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య,వ్యవసాయ,విద్యుత్,తదితర శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారి ప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు.

**స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ – సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ – సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు. మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం – ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం&హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, డాక్టర్ బి వసుంధర జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి, ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనవాసం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్. మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, పోట్ల కిరణ్, రామ సహాయం అరవింద్ రెడ్డి, లంజపల్లి శ్రీనివాస్, తాటికొండ కిరణ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, జాల కిరణ్, ఇస్లావత్ ఎంటెక్ రవి, గుగ్గిళ్ళ అంబేద్కర్, గుగులోత్ సురేష్, భానోత్ బాలాజీ, గూగులోత్ వీరన్న, చీమ లక్ష్మయ్య, గోళ్ళ లింగయ్య, నల్లబెల్లి లింగన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- పార్టీ నాయకులతో కలిసి జెండావిష్కరణ చేసిన డిసిసి అధ్యక్షులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ నందు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంrగా నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ మరియు శ్రేణులతో కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఎప్పుడూ గుర్తుండిపోయే రోజు. ఏళ్ల తరబడి నిజాం పాలనలో ఉన్న తెలంగాణను ప్రజాస్వామ్యంలో కలిపిన రోజు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలిపిన రోజు. తధానుగుణంగా తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడి నీళ్లు నియామకాలు స్వపరిపాలన కోసం నిరంతరం ఉద్యమించి రాష్ట్రాన్ని సిద్ధించుకుంటె గత పాలకులు పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకుతిని రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసి నిరంకుశ పరిపాలన కళ్ళకు కట్టినట్టు ఈ పదేళ్ల పరిపాలన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇదంతా దోపిడి రాజ్యం దొంగల రాజ్యంలో ఎలాగైతే జరిగిందో గత పాలకులు అంతే చేశారని బుధవారం భారతదేశంలో విలీనమైన హైదరాబాద్ సంస్థానాన్ని తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నామకరణం చేసి ప్రతి జిల్లాలో,ప్రతి ఆఫీసులో జాతీయ జెండాను ఎగరేయటం ఇది ప్రజా పాలనకు నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య,మొక్కా శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, గజ్జల లక్ష్మి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్, లింగాల రవికుమార్,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,బీ రెడ్డి రమేష్,నాళం సతీశ్,ఆశ్రిఫ్,కల్వకుంట్ల గోపాల్,ఏలూరి రవికుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్ కుమార్, గడ్డం వెంకటయ్య, బోడా శ్రావణ్ , మహమూద్, కాశిని శ్రీనివాస్,కోటియా నాయక్, బచ్చలకూరి నాగరాజు, విప్ల వ కుమార్, హ రినాథ చంద్ర మౌళి,చారి,నారాయణ,అవేజ్ గౌస్, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్సీ, పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య,పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు,జిల్లా నాయకులు గుండాల కృష్ణ, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు,గుండ్లపల్లి శేషగిరి రావు,నాయకులు మహమ్మద్ రఫీ,తాజుద్దీన్, బంక మల్లయ్య, కార్పొరేటర్లు షేక్ మక్బూల్, దండ జ్యోతిరెడ్డి,ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, దరిపల్లి వీరబాబు,బురాన్,ఆసిఫ్,రాజేష్,గద్దల మరియ కుమారీ,నాయకులు కొల్లు పద్మ,భారతీ ఆరెంపుల వీరభద్రం,చీకటి రాంబాబు, దొండేటి అశ్వినీ కుమార్, వెంకట, వీరేందర్ గౌడ్,షేక్ షకీన, మాధవి,ఉదయ్,కిషన్ నాయక్,నెమలి కిషోర్, మచ్చా నరేందర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు పోషణ బి పడైభీ పై శిక్షణ

- ఫెసిలి టేటర్ సంధ్యారాణి.



**కల్లూరు సెప్టెంబర్17(ప్రజా జ్యోతి ):**కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు పోషణ్ బి పడై భీ పై ఫెసిలిటేటర్ సంధ్యారాణి స్క్రీన్ పై ప్రదర్శనతో శిక్షణ ఇస్తున్నారు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, టేకులపల్లి మోడల్ స్కూల్ లో రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో సంధ్యా రాణి మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమం అభివృద్ధి కొరకు ఐసిడిఎస్ రూపొందించిన నూతన విధానంపై టీచర్ల అందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా ప్రొజెక్టర్ సహాయంతో స్క్రీన్ పై ప్రదర్శించి వివరిస్తున్నామని తెలిపారు.గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు అందించే పోషక విలువలు కలిగిన ఆహారం, అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ చిన్నారులకు బోధించే విద్యా విధానంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రాల సేవలు లబ్ధిదారులకు మరింత చేరువ అవ్వాలని మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రీ స్కూల్ బోధన విధానంలో ఆధునిక పద్ధతులు, తీసుకోవలసిన బలవర్ధక ఆహారం, నాణ్యమైన బోధన, వ్యాధి నిరోధక టీకాలు, పాటించవలసిన పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు.

## మండల వ్యాప్తంగా టీకా కార్యక్రమం

- జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సిహెచ్ వి రమణ.



**కల్లూరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :**కల్లూరు మండలం వ్యాప్తంగా వ్యాక్సిన్ టీకా కార్యక్రమానికి జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ రమణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం కల్లూరు మండల పరిధిలోని కప్పల బంధం, చెన్నూరు ,బత్తులపల్లి, జిల్లా వాక్సిన్ మేనేజర్ సి. హెచ్. వి. రమణ కల్లూరు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలోనిర్వహించిన టీకా కార్యక్రమం, టీకాల నిల్వ కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేయటం జరిగింది.అర్హులైన గర్భిణీలను, చిన్నారులను గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు వేస్తూ నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని అదేవిధంగా 17.09.25 నుండి 02.10.25 వరకు నిర్వహించే "స్వస్థ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ " కార్యక్రమంలో కూడ డ్రపౌట్స్, లెఫ టోట్స్ గుర్తించి టీకాలు వేసి యు డబ్ల్యు ఐ ఎన్ పోర్టల్లో నమోదు చేయాలనీ మహిళా ఆరోగ్యం పై ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యాధికారులు డాక్టర్ నవ్య కాంత్, డాక్టర్ తబుసుమ్ చర్చించారు.

## అగ్రరాజ్యంలో ఆర్యవర్తీయుల అపూర్వ కలయిక

- హాజరైన 300 మంది ప్రవాస భారతీయులు
- చీఫ్ గెస్ట్ గా ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి



**తల్లాడ, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ):** కష్ట,సుఖాల నడుమ సాగుతున్న ఈ జీవన పోరాటంలో విద్య,ఉద్యోగం,పెళ్లి,పిల్లలు, బాధ్యతలతో మునిగితేలుతూ ఉరుకులు,పరుగుల మధ్య కొట్టుమిట్టాడుతున్న జీవితాలు రెండు రోజులపాటు మిత్రులతో,గురువులతో కలిసి నిన్నటి అనుభవాలను నెమరు వేసుకొని రేపటి పాఠాలను నేర్చుకొని పాత జ్ఞాపకాలతో మనది కానీ దేశంలో మనవాళ్లంతా ఏకమై సందడి చేసి పండుగ వాతావరణాన్ని తలపించిన ఘటన అగ్రరాజ్యమైన అమెర ి కాలో చోటుచేసుకుంది.కాకతీయ విశ్వవిద్యాలయ ప్రస్థానం 50 ఏళ్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా అమెరికాలో ప్రవాస భారతీయులు ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో భాగమైన వరంగల్ లోని విశ్వవిద్యాలయ కళాశాల ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో 1976-2025 వరకు అండర్ గ్రాడ్యుయేట్ ,పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను పూర్తిచేసి అమెరికాలో వివిధ రంగాలలో స్థిరపడిన సుమారు 335 మంది ప్రవాస భారతీయులు కలిసి అట్లాంటిక్ సిటీలోని క్యాసినో లో గల బోగట్ట హోటల్లో యూసిపిఎస్ స్వర్ణోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.ఈ స్వర్ణోత్సవ వేడుకల ఏర్పాటును డాక్టర్ సాంబారెడ్డి,పరుచూరి శ్రీనివాస్,తమర విజయ్,యన్నం శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించగా,ముందుగా పారుపల్లి నేహా అమెరికా జాతీయ గీతాన్ని ఆలపించగా,మన దేశ జాతీయ గీతాన్ని గడ్డం ప్రమీల ఆలపించి దేశంపై తమకున్న ప్రేమను చాటుకున్నారు.అనంతరం ఒకరినొకరు తమ యోగక్షేమాలను,వ్యాపారస్థితిగతులను చర్చించుకున్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా కేయూ ఉపకులపతి ఆచార్య దర్శనప్రతాపరెడ్డి,కే యూ రిజిస్టర్ ప్రొ"వి.రామచంద్రం లు హాజరై తమ యొక్క అనుభవాలను ప్రవాస భారతీయులతో పంచుకొని తమ విలువైన సందేశాన్ని అందించారు.ఈ వేడుకకు అమెరికాలో స్థిరపడిన భారతీయులతో పాటు,కెనడా, యునైటెడ్ కింగ్డమ్ నుండి కూడా అలనాటి కేయూ విద్యార్థులు పాల్గొన్నారు.వరంగల్ వీడిన తర్వాత తమ సొంత కుటుంబ వ్యవహారంలా ప్రతి ఒక్కరు భావించి తన సమయాన్ని కేటాయించి కార్యక్రమానికి హాజరైనందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యవసాయ మార్కెట్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్17(ప్రజాజ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర ప్రజా పాల రోజు వేడుకలను వ్యవసాయ మార్కెట్లో చైర్మన్ దోమా ఆనంద్ బాబు ఆధ్వర్యంలో వేడుకలను బుధవారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన ని వాళి అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఎంద రో త్యాగాల ఫలితం తెలంగాణ సా ధించామని, అమరవీరులకు అందరికీ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెక్రెటరీ, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఉన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం

**తల్లాడ, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు జెండాను ఆవిష్కరించారు. తొలుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఫలాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యులు మౌనిక, ప్రత్యూష, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య చేతులమీదగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం పాటు ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో మూడుసార్లు ప్రధానిగా విజయం సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయల్ రమేష్, మండల కార్యదర్శిలు చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్, యువమోర్చా నాయకులు కటికి నరసింహారావు, ఆర్టీసీ ఇండియన్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి ):** ప్రపంచ సృష్టికర్త విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాన్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ విసిగ్నాచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.విశ్వకర్మ భగవాన్ కి విశ్వబ్రాహ్మణ మండల పురోహితులు మోడేపల్లి రామకోట చారి వజ్రాల రాధ కృష్ణమాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రమాదేవి జెండా ఆవిష్కరించారు.అనంతరం 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని,సృష్టికి మూలమైన విశ్వకర్మ భగవానుని ఐదు వృత్తుల వారు తమ కుల దైవంగా కొలుస్తారని, అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాటికొండ రవి చారి,జిల్లా నాయకులు పోడకండ్ల తుకారం చారి,జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి,మండల గౌరవ అధ్యక్షుడు చిట్యాల రాజయ్య చారి, మండల నాయకులు రావుట్ల లక్ష్మీనారాయణ చారి,బంగారు అప్పలా చారి,చిట్టిజు సతీష్ చారి,చిట్టోజు కృష్ణమాచారి, తాటికొండ పుల్లయ్య చారి, తాటికొండ కోటేశ్వరరావు చారి, నంచర్ల నరసింహారావు చారి, మోడేపల్లి విశ్వబ్రాహ్మచారి, వీరబ్రాహ్మణ చారి, ఉల్లి లక్ష్మీనారాయణ చారి,రామడుగు సైదాచారి వెగ్గల వెంకటేశ్వర చారి, సూరోజు పుల్లాచారి, మహిళా మండల అధ్యక్షురాలు చిట్టి నోజు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి,పంతంగి రమాదేవి,మండల నాయకురాలు చిట్టోజు దుర్గ, అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితాలకు భరోసా లేని జీపీ కార్మికులు

- **గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి.**
- **జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శాగంటి వెంకన్న.**




**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :** గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకులకు ప్రభుత్వ భరోసా లేదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా మహాసభ బుధవారం సింగరేణి మండల కేంద్రం కారేపల్లిలోని వైఎస్ ఎన్ గార్డెన్ లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి పంచాయతీ కార్మికులు ప్రజలకు ఆరోగ్య రక్షకులుగా పని చేస్తున్నారన్నారు. 1981 నుండి పంచాయతీ కార్మికులుగా పని చేస్తున్నా నేటికి పర్మినెంట్ కాని పరిస్థితి ఉందన్నారు. జీపి వర్కర్లను కనీసం కార్మికులుగా గుర్తించటం లేదని, ఈఎస్ ఐ, పీఎఫ్, భీమా వంటి సౌకర్యాలు కల్పించకుండా పని చేయిస్తున్నారన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచినట్లు పెంచి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకవచ్చి వెట్టిచాకిరికి మార్గం చూపిందన్నారు. ఎంపీడబ్ల్యూ విధానంలో సమయాపాలన లేక సరైన, సకాలంలో వేతనాలు లేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారనితెలిపారు. రాష్ట్రంలోని 92 వేల మంది పంచాయతీ వర్కర్లకు గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల ఫస్ట్ తేదిన ఇస్తానని జనవరి`2024 మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి దానిని అమలు చేయటం లేదన్నారు. కార్మికుల సమస్యలపై మంత్రులకు విన్నవిస్తే సానుకూలంగా స్పందించటమే తప్ప అమలుకు చొరవ చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్హత ఉన్న వర్కర్లకు పదోన్నతి, కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత, ఎంపీడబ్ల్యూ విధానం రద్దు వంటి సమస్యలపై ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్దం కావాలని కోరారు. మహాసభలలో కార్మికుల సమస్యలపై పోరాట కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కారేపల్లిలో జీపీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, బండ్ల అప్పిరెడ్డి, జిల్లా అధ్యక్షకార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కే.నాగరాజు, పెరుమళ్ల మోహన్ రావు, నాయకులు కే.నరేంద్ర, బషీరుద్దీన్, ఎస్ కె. హుస్సేన్, ఎస్ .నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా విద్యుత్ శాఖను సందర్శించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి న ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ప్రజలకు,పారిశ్రామికవేత్తలకు,నిరంతరాయంగా విద్యుత్తును అందజేయడం జరుగుతుందని తగిన విధంగా లైన్ లో లో రిపేరు రాకుండా చేయడం ,ట్రాన్స్ఫార్మర్లు పెట్టడం జరుగుతుంది అని, పల్లె బాట,పట్టణ బాట, పొలం బాట కార్యక్రమాలు నిర్వహించి వినియోగదారుల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించే దానికోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ అభివృద్ధికి తమ శాఖ కట్టుబడి ఉందని ఉద్యోగులు కార్మికులు ఇంజనీర్లు ప్రైవేటు సిబ్బంది శక్తి వహించిన లేకుండా పని చేస్తున్నారని , ఈ సందర్భంగా వివరించారు. వినియోగదారుల ఫిర్యాదులకు తక్షణం స్పందిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డివిజనల్ టెక్నికల్ ఇంజనీర్ బాబురావు, విజిలెన్స్ డిఇ వెంకటేశ్వర్లు ,సివిల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఏ వో రెవెన్యూ,శ్రీధర్, ఏ వో,మురళి,ఏడిఈ సత్యనారాయణ ఖాదర్ బాబా నాగమల్లేశ్వరరావు, ఏఈ లు,జేఏవో ప్రసాద్,నరేష్, మానస, రజిని, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవ సందర్భముగా పెరేడ్ గ్రౌండ్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యం లోస్టాల్ ఏర్పాటు ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ ల తో పాటు విద్యుత్ శాఖ తరపున స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాల్ ను ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సందర్శించినారు. .ప్రజలకు అందిస్తున్న సేవలను ఈ స్టాల్ లో చిత్రాలు ద్వారా ప్రదర్శించడం జరిగింది .ఉచిత విద్యుత్తు ,ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు,రైతులకు సబ్సిడీపై నిరంతర విద్యుత్ సరఫరా,సోలార్, మీటర్లు రీడింగుపరికరాలు అనేకమైన వస్తువులు ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇ శ్రీనివాసాచారి ,ట్రాన్స్కో ఎస్ ఈ ,డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బాబు రావు ఖమ్మం ఆపరేషన్ డిఇ,రామారావు,విజిలెన్స్ డి ఇ వెంకటేశ్వరరావు, టౌన్ ఏడిఈ, ఏ ఈ లు,మహిళా ఉద్యోగులు విద్యుత్ అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**బోనకల్,సెప్టెంబర్ 17, ( ప్రజాజ్యోతి ) :** మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని తాహాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మద్దెల రమాదేవి,మండల పరిషత్ కార్యాలయంలో సూపర్నెంట్ మిట్టపల్లి రవికుమార్,స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పొదిలి వెంకన్న, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో పసునూరి వినయ్ కుమార్,స్త్రీ శక్తి భవన్లో ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు,ప్రభుత్వ వైద్యశాలలో వైద్య అధికారిని వేముల స్రవంతి,ఇరిగేషన్ కార్యాలయంలో డీఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు,ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రా మ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## ముష్టికుంట్ల సొసైటీ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ముష్టికుంట్ల గ్రామ సహకార సంఘం కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి గ్రామ పెద్దలు అందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సొసైటీ సీఈఓ గా పనిచేసి బదిలీపై వెళుతున్న బోయినపల్లి ఉమామహేశ్వరావుకి ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బోనపల్లి వెంకటేశ్వర్లు,మండలం బిఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు,చెల్ది ప్రసాద్ బంధం హుస్సేన్, హరికృష్ణ రావు డైరెక్టర్ బంధం నాగేశ్వరావు,బొడ్డుపల్లి వీరబాబు, బంధం రంగయ్య,బంధం నాగేశ్వరావు మినరల్ వాటర్ ప్లాంట్ డైరెక్టర్ ఎస్ కే షాజహాన్,డైరెక్టర్ దొప్ప ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీ లో పక్షం రోజులపాటు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

- **మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు.**



**కల్లూరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:** కల్లూరు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు ప్రారంభించారు. మేనేజర్ మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు రోజువారీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అనుసరిస్తూ పరిశుద్ధ కార్యక్రమాలకు కార్మికులకు ఇన్సూరెన్స్ బీమా, ప్రతి ఒక్క గృహాలలో డ్రైడే, శ్రమదానం, స్వచ్ఛ బతుకమ్మ, ప్రతి ఒక్క ఇంటిలో ఇంకుడు గుంటలపై అవగాహన ఇంటింటికి శ్రమదానం, ఒక ప్రదేశాన్ని ఎన్నుకొని దానిలో శ్రమదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మార్కెట్లు వాటర్ ట్యాంకులు క్లీనింగ్, డ్రై డే, మహిళా సంఘాలతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన, డ్వాక్రా మహిళలకు రంగోలి కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు సామాగ్రి ఇట్లు పంపిణీ, పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు కార్మికులకు సన్మానం, ప్రతి ఒక్క గ్రామాలలో వాటర్ ట్యాంకులు శుభ్రత గ్రామసభ వంటి కార్యక్రమాలు 15 రోజులు నిర్వహిస్తారు కల్లూరు మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో సైతం ఇదేవిధంగా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ప్రతి ఒక్కరికిది అన్నారు.

## వెంకట్రాం భౌతికయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భాగ్య నగర్ తండా గ్రామానికి చెందిన గూగుల్ వెంకట్రాం 52 గత రాత్రి గుండెపోటుతో మరణించినాడు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ బుధవారం వెంకట్రాం భౌతికయంపై పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, భానోత్ హిరాలాల్, గుగులోతు భీముడు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నగరంలోని 1వ డివిజన్ లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అభివృద్ధి కి దూరంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాలశాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నగర పాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెం లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు,మంత్రి,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంఖుస్థాపన చేశారు. మునిసిపల్ సాధారణ నిధులు రూ. 133.4 లక్షల వ్యయంతో 6 సిసి రోడ్లు, రూ. 176.1 లక్షల వ్యయంతో 9 సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,1వ డివిజన్ లోని మారుతినగర్, బాలాజీనగర్ లలోని 8 కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కాలనీల అభివృద్ధి కి పనులు చేపట్టినట్లు తెలిపారు. మళ్లీ వర్షాకాలం వచ్చేలోగా డివిజన్ లో అన్ని సిసి రోడ్లు పూర్తి చేస్తామన్నారు. సిసి రోడ్ల పూర్తి పిదప డ్రెయిన్ల నిర్మాణాలు చేస్తామన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా, ఇచ్చిన ఒక్కొక్క మాటను ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందని,భవిష్యత్తులో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నగరపాలక సంస్థ డిఇ ధరణి కుమార్, ఏఇ నరేంద్ర తేజ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తిరుమలా యపాలెం మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు షూస్ (బూట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశయ్య నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఇబ్బందులు గురించి ఆయనకు వివరించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శాంతమ్మ, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు ఎర్రగడ్డ గ్రామ పెద్దలు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, చింతలపూడి రామారావు, నల్లమల్ల కిరణ్ కుమార్, గద్దల సుధాకర్, గుండమల్ల మోహన్ రావు, పాలకుర్తి రమేష్, గద్దల సురేష్, చెరుకుపల్లి ఇసుమదు, గోవింద బన్ను, గోవింద బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకిత భావంతో పని చేయాలి

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
- ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ నిబంధనలు పాటించాలి
- వారం రోజుల పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులను వైద్య అధికారులు తనిఖీ చేయాలి
- ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు పట్ల సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం.



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ సిఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, వైద్య అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, 627 ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు అంకితభావంతో మంచి సేవలు అందించాలని అన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మంచి సేవ లు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎన్ని అవాంతరాలొచ్చినా ప్రజలకు ఇబ్బంది కావొద్దన్న ఆశయంతో చాలా ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ పరిధిలో చేర్చుకొని జిల్లా స్థాయిలో కో-ఆర్డినేటర్ ల ద్వారా మానిటరింగ్ చేస్తూ కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందని అన్నారు.పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇన్స్టిట్యూట్లు,ఆసుపత్రులు ఆధునిక సౌకర్యాలతో పాటు క్లినికల్ ఎష్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు.ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి పొల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నాణ్యతలు పాటించాలని, పేషంట్ కు, పేషంట్ తో పాటు వచ్చేవారికి ఆసుపత్రు లలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని, వైద్య సేవలకు,సర్జరీలకు తీసుకునే చార్జెస్ ను రాక్ రేట్స్ చార్ట్ ప్రజలకు కనపడే విధంగా అందుబాటులో ఉంచాలని అన్నారు.వైద్యశాఖ అధికారులు మరో వారం రోజుల పాటు కనీస అవసరాలు,ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పద్ధతి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ, నిబంధనలు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేయాలని, ప్రజలకు సరైన వైద్యం అందించని,కనీస వసతులు లేని ఆసుపత్రులను, ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులను గుర్తించి రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని,వైద్య అధికారులు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి, గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. చందు నాయక్,ఆరోగ్యశ్రీ జిల్లా మానేజర్ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటాల నేల తెలంగాణ

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- జాతీయ పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సుదీర్ఘ పోరాటాల నేల తెలంగాణ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం తన అస్తిత్వం, గుర్తింపు కోసం సుదీర్ఘంగా పోరాటం చేసిందని, ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్నామని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత మన బతుకమ్మ, బోనాలు,సంస్కృతికి , మన కళలకు,సంప్రదాయాలకు మంచి గుర్తింపు,ప్రాముఖ్యత లభించిందని అన్నారు. అభివృద్ధి ప్రమాణాలలో దేశంలోని అనేక రాష్ట్రాల కంటే తెలంగాణ ముందు ఉందని, ప్రజల జీవన ప్రమాణాలు క్రమంగా మెరుగు పడ్డాయని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా మంచి పనితీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాం పార్థివదేహానికి నివాళుల్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన రైల్వే కాంట్రాక్టర్ గుగులోత్ వెంకట్రావు(52)మంగళవారం రాత్రి గుండెపోటుతో మమరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బుధవారం మృతుడి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వాంకుడొత్ జగన్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, డైరక్టర్ బాణోత్ హిరాలాల్ ,మాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, ఏఎంసి మాజీ డైరక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, భూక్య కిషన్, భూక్య మోతీలాల్, జర్పుల ప్రసాద్, హరిదాస్, వాంకుడొత్ విజయ్, భూక్య రాంకిషోర్ పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీవో, ఎంపీవో, ఎంఈఓ.



**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:** స్వచ్ఛ తాహీ సేవ సందర్భంగా బుధవా రం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుభ్రత, పరిశుభ్రత లపై అవగాహన కార్యక్రమం ఎంపీడీవో పి శ్రీనివాస్, ఎంపీఓ ఎం రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ డి జయరాజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హై స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతూ మన పరిసరాలను అనునిత్యం శుభ్రంగా ఉంచుకోవాలి సుబ్రత లేనిచో అంటువ్యాధులు వస్తాయి దోమలు విజృంభించి డెంగు, మలేరియా, టైఫాయిడ్ లాంటి వైరల్ ఫీవర్లు వచ్చి అనారోగ్య పాలవుతాము. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా హై స్కూల్ పరిసరాలను అధికారులు విద్యార్థులు కలిసి శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులతో కారేపల్లిలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రత లేనిచో వచ్చే అనర్థాలపై నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కల్లూరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

కల్లూరు మున్సిపాలిటీలో టౌన్ 1 మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వర్షాకాలం నిరంతర విద్యుత్ సరఫరా దృష్ట్యా విద్యుత్ మరమ్మతులు విద్యుత్ శాఖకు కల్లూరు విద్యుత్ వినియోగదారులు సహకరించాలి కల్లూరు విద్యుత్ శాఖ ఏఈ పి. వెంకటే తెలిపారు.

## విశ్వకర్మ దేవశిల్పి

- విశ్వకర్మ జయంతి ప్రతి ఏట పండుగ తిలక్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక సృష్టికర్త , దేవశిల్పి విశ్వకర్మ అని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం మూడవ పట్టణ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.విశ్వకర్మ జయంతిన ప్రతి ఏటా పండుగను నిర్వహించుకుంటారు. ఈ ఏడు కూడ ఖమ్మం నగరం గాంధీ చౌక్ ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. తమ నైపుణ్యాన్ని,శ్రమను గౌరవిస్తూ పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిలక్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.తమ జీవనోపాధిని,కళను గౌరవించుకోవడానికి ఒక అవకాశం విశ్వకర్మ జయంతి అని తిలక్ తెలిపారు. కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, శ్రమకు, సృజనాత్మకతకు, నిబద్ధతకు ప్రతీకని, వృత్తి పనివారు వారి వృత్తిలో మరింత అభివృద్ధి సాధించాలని, సమాజానికి మరింతగా తోడ్పడాలని విశ్వకర్మను ప్రార్థిస్తామన్నారు.విశ్వకర్మల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడానికి విశ్వకర్మ జయంతి దోహదపడుతుందన్నారు.ఈ పండుగ ప్రపంచానికి నిర్మాణ, శిల్ప కళలలో భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటి చెబుతుందని తిలక్ అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో స్తంభాద్రి స్వర్ణకార సంఘ ఖమ్మం అధ్యక్షులు కడలి పరబ్రహ్మం ప్రధాన కార్యదర్శి చిత్తోజు చిదంబరాచారి కోశాధికారి ఉపరాపల్లి దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు గౌన్నాబత్తు వెంకటేశ్వరరావుకడియం నాగకృష్ణ బాబు వీరమల్ల మాధవాచారి కిల్లంపల్లి నాని బంగారు వినయ్ బాబు చెలపాక ప్రసాద్ మహేశ్వరం సుబ్రహ్మణ్యం కందుకూరు సురేష్ మరియు ఇతర సభ్యులు కూడా హాజరవ్వడం జరిగింది.

## సిరిగద్దె ఉపేందర్ ను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు సిరిగద్దె రాజమ్మ, ముత్తయ్య, అనారోగ్య కారణముతో ఇటీవల మృతిచెందగా బుధవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తిరుమలయపాలెం పర్యటనలో భాగంగా కొక్కిరేణి గ్రామంలోని ఉపేందర్ గృహానికి వెళ్లి వారి తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, జిల్లా సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్, గుగ్గిల అంబేద్కర్, షేక్ సైపుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ , చీమ లక్ష్మయ్యా, షేక్. సైదా, పోలేపొంగు నరసింహారావు, వెన్నం సుధాకర్ రెడ్డి, జాల కిరణ్, చావ సాంబయ్య, గునుటేటి రాము, కర్నాటి రాజేంద్రప్రసాద్, పిచ్చయ్య, పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సుబ్లేడ్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం.

- **తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తొలి తరం జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహానికి పూలమాలలు వేసి న బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి.**



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు బిజెపి పార్టీ తలపెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు త్యాగధనుడు నిర్భయ జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా పది రోజులపాటు జరపతల పెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా షోయబుల్లాఖాన్ సొంత గ్రామం లో తొలితరం పాత్రికేయుడు అయినందున ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాలను ఇక్కడ నుంచే మొదలుపెట్టడం జరిగింది అని స్వయబుల్లాఖాన్ మొట్టమొదటిసారిగా ఇమ్రోజనే పత్రికా వ్యవస్థను స్థాపించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని రజాకారుల దురగాతాన్ని తన కలం ద్వారా గళం ఇప్పి ప్రపంచానికి తెలియజేసిన తొలి తరం పాత్రికేయుడు అలాంటి పాత్రికేయులు గ్రామంలో నుండి ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం మాకు ఎంతో గర్వకారణం ఉందని కొండపల్లి లక్ష్మారెడ్డి అన్నారు. నైజాం నవాబు పాలన మాకొద్దు అంటూ మొట్టమొదట గలమెత్తిన ఏకైక పత్రిక ధీరుడు స్వయబుల్లాఖాన్ రజాకారులకు వ్యతిరేకంగా తన ఇమ్రోస్ అనే పత్రిక ద్వారా వ్యతిరేక కథనాలు రాసినందుకు అత్యంత కిరాతకంగా హైదరాబాద్ మహానగరంలో హింస పెట్టి చంపడం జరిగింది. ఇలాంటి ఎంతో మంది నాయకులు తమ ప్రాణాలకు తెగించి తెలంగాణ వాదాన్ని వినిపించారు, కాబట్టే ఈరోజు తెలంగాణ ఇంత పటిష్టంగా హైదరాబాద్ మహానగరంతో దివ్య ప్రమాణంగా వెలుగొందుతున్నది అలాంటి త్యాగదనుల మూలంగా హైదరాబాద్ మహానగరానికి విమోచన కలిగింది దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు విమోచన దినోత్సవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17న ఆనాటి నుండి ఈనాటి వరకు జరుపుకోవడం జరుగుతుంది కొంతమంది మిడిమిడి జ్ఞానంతో సెప్టెంబర్ 17 అంటే ఏదో పార్టీలకు ఖచ్చితంగా జరుపుతున్నారు అనే ఆలోచనలో ఉన్నారు తప్ప నిజమైన భావన తెలుసుకోలేక తప్పుడు తప్పుడుగా మాట్లాడుతున్నారని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఎందరో త్యాగదనుల ఫలితంతో ఏర్పడిన తెలంగాణలో హైదరాబాద్ విలీనమైనది కాదని హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది కనుకనే దానిని తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా యువమోర్చా అధ్యక్షులు అనంత ఉపేందర్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు పార్వతి సుధాకర్, కూసుమంచి మండల అధ్యక్షులు పుణ్యవతి, జిల్లా నాయకులు ఎల్లారపు హత్య నాయక్, అంకతి పాపారావు, చంద్రశేఖర్, మల్లారెడ్డి, మండే కృష్ణారావు, మండల నాయకులు నల్లగట్టు శ్రీనివాస్, సందీప్, మహేష్, ఆంజనేయులు, బిక్షం, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులు



**బోనకల్,సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ప్రెస్ క్లబ్ సభ్యుడు షేక్ పెంటు సాహెబ్ కుమార్తె వివాహం బుధవారం మండల కేంద్రంలోని ఎస్డిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సందర్భంగా పెంటు సాహెబ్ ఆహ్వానం ప్రెస్ క్లబ్ సభ్యులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.హాజరైన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రికార్యదర్శి యంగల గౌతం,ఉపాధ్యక్షుడు మంద సత్యానందం, షరీఫ్, మాగి ముఖేష్, మదార్ సాహెబ్, తగరం రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ 75వ జన్మదిన వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :** ధర్మమే తన ఊపిరిగా జీవిస్తు,దేశ హితమే తన అభిమతంగా నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ సంధర్భంగా మండల ప్రాథమిక ప్రజావైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు,అనంతరం కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోడీకి మండల బిజెపి కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు,జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా సేవకై అంకితం అవ్వాలని వారు ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జంపాల రవి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ,ఓబిసి మండల అధ్యక్షుడు మరిదు పరశురాముడు,బిజెపి నాయకులు బోయినపల్లి గోపాల్,బి,రామారావు,బెజవాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలతో భోజనం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక విద్యార్థులతో మంత్రి తుమ్మల సహపంక్తి భోజనం ములకలపల్లి మండలం మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన మంత్రి తుమ్మల భోజనం నాణ్యత ప్రమాణాలు స్కూల్ లో మౌలిక సదుపాయాల పై విద్యార్థులతో మంత్రి తుమ్మల మాటామంతీ డైట్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచి ప్రభుత్వం విద్యార్థులు పట్ల తల్లిప్రేమతో ఉందన్న మంత్రి తుమ్మల

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో జండా ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో భాగంగా జెండాను ఆవిష్కరించిన నగర మేయర్ పునకొల్లు నీరజ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ డాక్టర్ తుమ్మల యుగంధర్ మాజీ శాసన సభ సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పాల్గొన్న డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ,నగర్ నాయకులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.